## మారాసుల వారి గృహ ప్రవేశ వేడుకలలో మన్నేపల్లి కార్తీక్ నాయుడు



చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ
మండల కేంద్రంలోని సి ఎస్ పురం గ్రామానికి చెందిన మారాసుల వారి గృహ ప్రవేశ వేడుకలు ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం శుభ ముహూర్తంలో వేద మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి నూతన గృహంలోకి కుటుంబ సభ్యులు ప్రవేశించారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగు యువత నాయకులు, పంచాయతీ వార్డు మెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త ఇల్లు సుఖశాంతులతో నిండాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. మారాసుల కుటుంబానికి గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్

- సమస్యలపై ప్రస్తావించిన వెంకటేష్




చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ
పామూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో సమస్యలు ప్రధాన చర్చగా నిలిచాయి. సమావేశానికి ఎంపీపీ గంగసాని లక్ష్మీ అధ్యక్షత వహించగా, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ పామూరు పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఎండాకాలం ప్రారంభమైన నేపథ్యంలో తాగునీటి కొరత లేకుండా చేయాలని, కొన్ని ప్రాంతాలలో పైపులైన్ లీకేజీలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.
అదేవిధంగా పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ, చెత్త పారుదల, వీధి దీపాల మరమ్మతులు పలు విషయాలను కూడా ప్రస్తావించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పని చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ నారాయణస్వామి దేవస్థానంలో లీజు హక్కులకు బహిరంగ వేలం పాటలు

- టెండర్ల ఆహ్వానం

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ
మండలం లోని మిట్టపాలెం గ్రామంలో వెలసిన శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం పరిధిలో వివిధ సేవలు, అమ్మకాల హక్కులకు సంబంధించి ఈ -ప్రొక్యూర్మెంట్ విధానంలో టెండర్లు ఆహ్వానించినట్లు దేవస్థాన కార్యనిర్వాహక అధికారి గిరిరాజు నరసింహబాబు, వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 1 నుంచి 2027 మార్చి 31 వరకు ఒక సంవత్సరం కాలానికి ఈ కాంట్రాక్టులు అమల్లో ఉండనున్నట్లు వెల్లడించారు. అంగళ్లు పెట్టుకొనుటకు ఆసక్తి గల వారు తమ దరఖాస్తులను ఈ-ప్రొక్యూర్మెంట్ సీల్డ్ టెండర్ ద్వారా సమర్పించవలసి ఉంటుందని, మార్చి 2, 2026 ఉదయం 10 గంటల వరకు టెండర్లు స్వీకరించి, అదే రోజు ఉదయం 11 గంటలకు దేవస్థానం కార్యాలయంలో టెండర్లు తెరవనున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ వేలంపాటలు నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దేవస్థానం పరిధిలో తలనీలాలు పోగు చేసుకునే హక్కు (రూ.10 లక్షలు), కొబ్బరికాయలు, పూజా ద్రవ్యాలు, పండ్లు పూలు అమ్ముకొనుహక్కు (రూ.5 లక్షలు), బిజీ ఐటమ్స్ అమ్ముకొను హక్కు (రూ. 3 లక్షలు) వాహన పార్కింగ్, కొబ్బరి చిప్పల పోగు హక్కులు ( రూ.3 లక్షలు), కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, గ్యాస్ పొయ్యులు, ఫలహారశాల, మిఠాయిలు, గాజులు, చిల్లర సరుకుల అమ్మకాల హక్కులకు (తలా రూ.1 లక్ష), పడి బియ్యం ప్రోగు చేసుకొను హక్కు (రూ.50 వేలు), భక్తుల పాదరక్షల భద్రపరిచే హక్కు, గోరింటాకు అమ్ముకొను హక్కులు (తలా రూ. షాపులు దేవస్థానము వారు కేటాయించిన స్థలములో మాత్రమే పెట్టుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు

# మాదిగ అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళి మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే ఎస్సీ వర్గీకరణ అమలు.

- ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత



ప్రజలకు చేరువ
స్థానిక ఆదర్శనగర్ కాలనీ నందు ఎస్సి రిజర్వేషన్లు వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించటం జరిగింది . అమరవీరులకు ముందుగా కొవ్వొత్తులతో నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మహాజన మహిళ సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత మాట్లాడుతూ...ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో మాదిగలు 30 సంవత్సరాల తర్వాత వర్గీకరణ సాధించుకున్నారని, ఈ సాధనలో మాదిగ అమరవీరుల పాత్ర చాలా కీలకమైనదని వారు పేర్కొన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగుతామని తెలిపారు. అనంతరం ఎంఎంఎస్ ఎమ్మార్పీఎస్ నాయకులంతా అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకుడు అలవాల రాజా పెరియార్, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, కొప్పుల తిరుపతి, ఉంగుటూరు వీర రాఘవులు, ఈటె అశోక్,నగేష్, గిరిగుంట్ల రామకృష్ణ, మెడ్జర్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం

-సన్మాన సభలో రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల

ప్రజలకు చేరువ
కొత్వాల దంపతులను సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు ముస్లిం మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అనీ, మైనారిటీలు ఎల్లప్పుడూ కాంగ్రెస్ కే మద్దతు తెలుపుతున్నారని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, ఆమె భర్త కొత్వాల శ్రీనివాసరావులను ఆదివారం ముస్లిం మైనార్టీ నాయకులు శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. పాత పాల్వంచ ముస్లిం (జెండాల) బజార్ లో జరిపిన సన్మానసభలో కొత్వాలమాట్లాడుతూ ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటున్నారన్నారు. ముస్లింల ఆర్థికాభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్




దే అనీ అన్నారు. ముస్లింల సమస్యల పరిష్కారానికై తన వంతు కృషి చేస్తానని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంగ్రెస్ ఇంచార్జి వాసుమల్ల సుందర్ రావు, ముస్లిం మైనార్టీ పెద్దలు షేక్ ఖాజామియా, సయ్యద్ యాకుబ్, సయ్యద్ కరీం, షేక్ అజ్మత్ అలీ, షేక్ యాకుబ్ అలీ, షేక్ షాకీర్, షేక్ బల్లు, షేక్ ఖాసీం అలీ, షేక్ యాకుబ్, షేక్ నజీర్, షేక్ మదార్ సాబ్, మహ్మద్ కలీముల్లా, షేక్ బాబా మియా, సయ్యద్ వజీర్, షేక్ గుమ్ము, కాంగ్రెస్ నాయకులు మసనం శరత్, కరుకుల సతీష్, చిన్న పందు, డ్వాక్రా మహిళలు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.
3

# బల్మూరు మండలం తుమ్మనపేట గ్రామంలో విలేకరుల సమావేశం

- బాలరాజ్ మాటలను తీవ్రంగా ఖండిస్తున్న కాంగ్రెస్ నేతలు



ప్రజలకు చేరువ
నల్లమల్ల ముద్దుబిడ్డ ఐజజ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సార్ గారి ఆదేశాల మేరకు బల్మూర్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రోడ్డుపై ధర్నా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, ఎమ్మెల్యే వంశీకృష్ణ గారిని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి అసలు నిజానిజాలు తెలుసుకునే ప్రయత్నం చేయకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఐజజ కార్యదర్శి కషన్న యాదవ్, మార్కెట్ కమిటీ సభ్యులు నిరంజన్ గౌడ్, ఉపసర్పంచ్ రాజు రావు,ఉపఅధ్యక్షులు మశన్న, ప్రధాన కార్యదర్శి సంపంగి రమేష్, మాజీ సర్పంచ్ ఎల్లికంటి శ్రీనివాసులు, కొండారెడ్డిపల్లి సర్పంచ్ పంబ రాధాకృష్ణ,పోలేపల్లి సర్పంచ్ పానుగంటి ఎల్లస్వామి, మహదేవ్ పూర్ సర్పంచ్ ఇమ్మడి సైదులు, గ్రామ అధ్యక్షులు జంగయ్య, యాదగిరి రావు, అనిల్ గౌడ్, మాక్బూద్,శేఖర్,లింగం, మొదలగు వారు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమరులకు ఘన నివాళి

ప్రజలకు చేరువ
ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులను స్మరించుకుంటూ సత్తుపల్లిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం అమరులైన పొన్నాల సురేంద్ర మాదిగ, దామోదర్ మాదిగ, మహేష్ మాదిగ, బారటి మాదిగ, సతీష్ మాదిగలను ప్రత్యేకంగా స్మరించారు. వారి త్యాగాలు సామాజిక న్యాయం సాధనలో చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో గొల్లమందల ముత్తారావు (ఎమ్మార్పీఎస్ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి), నల్లంటి అశోక్ (సత్తుపల్లి మండలం అధ్యక్షులు), గద్దల దేవయ్య (సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు), గోలమూడి మహేష్ మాదిగ (మండల సీనియర్ నాయకులు), కలపాల ఆశోక్ మాదిగ, దువ్వారి రమేష్ మాదిగ (మండలం ఉపాధ్యక్షులు), ఐనంపూడి ప్రభాకర్ మాదిగ (పట్టణ అధ్యక్షులు), ఇడుపులపాటి వెంకటేశ్వరరావు (ఎంఈఎఫ్ మండల నాయకులు), సాదు జానకిరాం సిద్దారం (మాజీ సర్పంచ్), తగరం మేరి మాదిగ (మహిళ మండల అధ్యక్షురాలు), వంగూరి సుగుణ (వితంతువు సంఘం మండల అధ్యక్షురాలు), నడ్డి ఆనంద్



రావు మాదిగ (మాజీ కౌన్సిలర్), గద్దల రామకృష్ణ, తడికమళ్ళ సురేష్, తడికమళ్ళ అర్జున్ రావు, సుందరమ్మ, నాగమణి, దుర్గా, సుజాత, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

- కాశిబుగ్గ అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం

ప్రజలకు చేరువ
మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కాశిబుగ్గ పట్టణంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. ఉద్యమ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు పలికారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమం ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లైమెంట్ అధ్యక్షతన జరిగింది. మాదిగ అమరవీరుల సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దళితరత్న కేదాశి మోహన్ హాజరయ్యారు. ఆయన




మాట్లాడుతూ, గత 32 ఏళ్లుగా ఏబిసిడీ వర్గీకరణ సాధన కోసం పోరాడిన అమరవీరుల ఆత్మబలిదానాల ఫలితమే వర్గీకరణ సాధ్యమైందన్నారు. “ఏబిసిడీ వర్గీకరణతో మన పిల్లలు చదువులో, ఉద్యోగాల్లో, స్టడీ అడ్మిషన్లలో ముందుండాలి. ఇది అమరవీరుల కల,” అని కేదాశి మోహన్ పేర్కొన్నారు. వర్గీకరణను మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని మాదిగలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, బాధ్యులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత జోసెఫ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్ముల బిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లందులో సురేష్, జిల్లా యువసేన అధ్యక్షులు సాగర్ దుగ్గొండి, అధికార ప్రతినిధి నల్ల బాబురావు, నర్సంపేట ఇంచార్జ్ ఆకులపల్లి ఉప్పలయ్య, గీసిగొండ మండల అధ్యక్షులు బరిగల యాకూబ్, సంగెం మండల అధ్యక్షులు జంగిలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల విద్యార్థులు






**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**
సియస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల లో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దర్శిలోని కృషి విజ్ఞాన కేంద్రంలోని షేడ్ నెట్ హౌస్, కూరగాయల ప్రదర్శన ప్లాట్ మరియు ఓపెన్ ఫీల్డ్, మ్యారిగోల్డ్ ప్రదర్శన బ్లాక్‌ను, సందర్శించారు, అక్కడ సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్ట్ (వ్యవసాయ శాస్త్రం) డాక్టర్ వెంకట రెడ్డి రక్షిత మరియు ఓపెన్ ఫీల్డ్ పరిస్థితులలో సాగు పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ డాక్టర్ బసవరాజు, సంతోషి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి నాయకులు సురేష్ జన్మదిన వేడుకలు



**చంద్రశేఖరపురం ప్రజలకు చేరువ**
చంద్రశేఖరపురం పట్టణానికి చెందిన టిడిపి నాయకులు మన్నేపల్లి సురేష్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు సురేష్ నివాస గృహంలో మిత్రులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు మన్నేపల్లి సురేష్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవితాంతం సంతోషంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ జర్నలిస్ట్ సంగిశెట్టి పీరయ్యనాయుడు బోయిన్ రాయుడు మన్నేపల్లి నవీన్ ఇండ్ల నరసింహులు కోటి యాదవ్ వన్నెపల్లి రాయుడు మన్నెపల్లి రవి రేనాటి వెంకట్ నారాయణ కొత్త రవి యాళ్ల నరేంద్ర మన్నెపల్లి కృష్ణ పెయ్యల సాయి దర్శి మణ షేక్ మస్తాన్ ఉషా వెంకట్రావు గుర్రం హరి తదితరులు పాల్గొన్నారు

# దప్పిలి పద్మావతి నూతన రైతుల గోడౌన్‌ను ప్రారంభించిన శాసనసభ్యులు ముత్తుముల

**రాచర్ల : ప్రజలకు చేరువ**
రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దప్పిలి సూరం భాస్కర్ రెడ్డి , శ్రీమతి పద్మావతి ఆహ్వానం మేరకు నిర్మించిన దప్పిలి పద్మావతి నూతన రైతుల గోడౌన్ ను శాసనసభ్యులు అశోక్ రెడ్డి ముత్తుముల అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అశోక్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు నిల్వ సదుపాయాలు అత్యంత అవసరమని, ఇటువంటి గోడౌన్లు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. పంటలను సురక్షితంగా నిల్వ



ఉంచుకునే సదుపాయం కలగడం వల్ల రైతులకు ఆర్థిక లాభాలు చేకూరుతాయని అన్నారు. అనంతరం గోడౌన్ స్థాపకులు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ని శాలువా పూల



మాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మండల స్థానిక నాయకులు, రైతులు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పోస్టల్ ఫారా గేమ్స్ కు సంగిశెట్టి మోహన్ ఎంపిక

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 1**
మండల కేంద్రం సి ఎస్ పురం నకు చెందిన సంగిశెట్టి మోహన్ ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో జరుగుతున్న మొట్టమొదటి ఆల్ ఇండియా పోస్టల్ ఫారా గేమ్స్ కు ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల నుండి మొత్తం 24 మంది క్రీడాకారులు ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా అందులో మోహన్ చోటు దక్కించుకోవడం విశేషం. సంగిశెట్టి మోహన్ తన ప్రతిభ, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో ప్రతిభచాటుకొని జాతీయ



స్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు చిన్న గ్రామం నుండి జాతీయ స్థాయికి ఎదగడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మోహన్ సాధించిన ఈ విజయం సి ఎస్ పురం గ్రామ క్రీడా చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. గ్రామంలోని యువకులు, మిత్రులు, క్రీడాభిమానులు మోహన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మోహన్ కృషి, పట్టుదలే ఈ విజయానికి కారణం. జాతీయ స్థాయిలో కూడా రాణించి జాతీయ స్థాయి పోటీల్లో మోహన్ మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సబ్సిడీ ధరకే గోధుమపిండి పంపిణీ పథకాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు ముత్తుముల





గిద్దలూరు పట్టణంలోనీ 7 వ వార్డులో ప్రభుత్వ రేషన్ దుకాణం షాపు నెం : 40 నందు ఈ రోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద ప్రజలకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశంతో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మొత్తం 18 రేషన్ దుకాణల నందు ఒక కార్డు కి 1 ఎస్త్ర – 20/- రూపాయలకు మాత్రమే అందిస్తున్నది ఈ సందర్భంగా శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని కార్డు దారులకు గోధుమపిండి ప్యాకెట్ అందించారు శాసనసభ్యులు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం తెల్ల రేషన్ కార్డు దారులకు కలిపి మొత్తం 8000 వేల కేజీలు అందిస్తున్నది కావున పట్టణ ప్రజలు ఈ పథకాన్ని తప్పక వినియోగించుకోవాలి అని తెలిపారు ప్రభుత్వం పేద వాళ్ళకు అందించే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకొని కూటమి ప్రభుత్వం మీకు అన్నీ విధాలుగా సహకారం అందిస్తామని తెలిపారు అనంతరం బిల్లా రమేష్ పట్టణ నాయకులు శాసనసభ్యులు ముత్తుముల కి సాగర స్వాగతం పలికి శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య , వీ॰హా ఆంజనేయ రెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ ముచ్చుగుంట్ల రామ సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు షెహన్నా వలి, 7 వ వార్డు కౌన్సిలర్ బిల్లా రమేష్ , జయలక్ష్మి , 11 వ వార్డు లొక్కు రమేష్ , వార్డు నాయకులు తదితరులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

# నేడు శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



**గిద్దలూరు : ప్రజలకి చేరువ**
నియోజకవర్గ పరిధిలోని రైతులకు మేలు చేకూర్చే ఉద్దేశంతో పట్టణంలోని స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ నందు ప్రభుత్వం శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రాన్ని రేపు, అనగా మార్చి 2వ తేదీ సోమవారం ఉదయం 11:30 గంటలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అధికారికంగా ప్రారంభించనున్నారు. రైతులు తాము పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గిద్దలూరుతో పాటు కొమరోలు మరియు రాచర్ల మండలాలకు చెందిన సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతు సోదరులు, రాజకీయ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరడమైనది. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

# నారాయణస్వామికి విశేష పూజలు

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**
జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రంగా పేరొందిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో స్వామివారికి ఆదివారం ప్రీతికరమైన రోజు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరిరాజు నరసింహ బాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ పర్యవేక్షణలో అర్చకులు మంకాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నారాయణస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దైవదర్శనం పొందారు. అభిషేక సమయంలో దేవస్థానం పరిసరాలు మంత్రోచ్చారణలతో మార్మోగాయి.



పాలు, పెరుగు, తేనె, పండ్లరసాలతో అర్చకులు స్వామివారికి సంప్రదాయ ప్రకారం అభిషేక పూజలు నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో పూలమాలలతో అలంకరించారు అనంతరం గోపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గోశాల వద్ద గోవును పవిత్రంగా అలంకరించి వేదమంత్రాలతో పూజలు చేయగా భక్తులు శాంతి, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. తదుపరి దేవస్థానం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాలలో డిప్యూటీ ఎంపీడీవో బ్రహ్మారెడ్డి, ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడమకల్లు ఆర్ సి యం చర్చ్ అభివృద్ధికి రూ.10,000 విరాళం..

**కొమరోలు: ప్రజలకు చేరువ**
కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కొమరోలు మండలం ఎడమకల్లు గ్రామంలోని ఆర్ సి యం చర్చ్ అభివృద్ధి కోసం రూ. 10,000లను విరాళంగా



అందించారు. చర్చ్ అభివృద్ధి కార్యక్రమానికి సహకారం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు మరింత అభివృద్ధి చెందాలని బోనేని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోనేని ప్రసాదు, అనిల్, రవి, క్రిస్టోఫర్, బద్దిటి శేఖర్, బద్దీటి రవి, సుధాకర్, మీగడ సుధాకర్, మల్లెపోగు నాగరాజు లతో పాటు స్థానిక నాయకులు, చర్చ్ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చర్చ్ ప్రతినిధులు బోనేని వెంకటేశ్వర్లు కి కృతజ్ఞతలు తెలియజేశారు.